# 'రాజీ'వనాలు

బంగారు పుట్టలో చీమ
ఎవరిని ముందుగా కుట్టిందో గుర్తుండదు
ఏదో చేప ఎందుకెండ లేదో
తార్కికంగా యోచించే ఓపిక అస్సలుండదు
లో ఓల్టేజీ ఫ్యాను గాలి
వాయుగుండమవుతుందని
ఏ వాతావరణ కేంద్రమూ హెచ్చరించదు.
కార్టూన్ చిత్రాలమై వర్తించడమూ,
ప్రభ బండి ఊరేగింపుకి చిందులు తొక్కడమూ,
మనకూ వచ్చని,
చూసే మూడో వాడికి తప్ప మనకు తెలియనే తెలియదు.

ఇద్దరి అహాలు ఆక్టోపస్‌లై చేసే
పదహారు చేతుల బాక్సింగ్‌లో,
తలదూర్చే సాహసం ఏరిఫరీకీ ఉండదు.
అప్రకటితమై ఉన్న అసంతృప్తుల సంపుటిని
ఆవిష్కరించడానికి ఇంతకుమించిన వేదిక దొరకదు
ఒకరి కంఠం -
ఆవేశపు బీటలిచ్చి జీర పోయినప్పుడు -
ఒకరి అసహనం -
ఖడ్గ తిక్కనై వీధిలోకి విష్క్రమించినప్పుడు
ఒక అంకానికి అర్థరాహిత్యంగానే తెరపడుతుంది,
ఖాకీ కాపలా లేని కర్ఫ్యూ విధించబడుతుంది.

*



తెగేవరకూ లాగిన తాడులో
ఒకటీ అరా నూలు తెగక
తెగతెంపులు చేసుకునేంత తెంపు లేక
అల్లలాడుతుంది
తటిపి ఆరేసిన వీరుకావి ధోవతిపై
కాకి రెట్టేసినట్లు
మౌనం మరకలు మరకలుగా చిందుతుంది
జెండాలు నుదురు చిట్లింపులుగా
ఎజెండాలు పెదవి బిగింపులుగా సాగే
విరసవ ప్రదర్శన మొదలౌతుంది

తను విధేయుడు తరహా మొహోన్నతుడు
ఆఫీసులోనే ఫైలు చేసి వచ్చేస్తాడు.
చిరునవ్వుల్నీ, చిలిపితనాలనీ ఆమె
బూజుకర్రతో దులిపేస్తుంది.
సమస్యేమిటో, సామరస్యం కుదిర్చే పద్ధతేమిటో
తెలియని పాపమనసు
గ్లాసు క్రింద బోర్లించిన ఈగై గిజగిజలాడుతుంది.

మహావసరంగా మాటాడాల్సివస్తే,
తలపై ఎనిమిది కుండలు నిలిపినంత
బ్యాలన్స్‌డ్‌గా ఉంటుంది.
రాత్రి అర్థనారీశ్వరత్వాన్ని
భీముడి చేతిలో జరాసంధుణ్ణి చేసి
మంచానికి ఉత్తర దక్షిణాలుగా అంటిస్తుంది.
విశ్వబద్ధపు విడివిని కొలిచేందుకు
గడియారం వ్రదంగిపిట్ట విఫలయత్నం చేస్తుంది.
అహంకారాన్ని, ఆత్మాభిమానమనుకునే అచ్చు తప్పులో,
త్యాగాన్ని గుర్తించలేదనే అసంతృప్తి, అంతర్వాహినికి,
సెల్ఫ్ పిటీ ఉపనదై చేసి మరింత డిప్రెస్ చేస్తుంది.

ప్రకృతీ, ప్రజలూ తుఫానుల్ని మరచి
గమనాన్ని సాగించేంత చిత్రంగానే,
మహానాయకునికి మనస్ఫూర్తిగా జోహార్లందించినట్లే
మరో నాయకునికీ మహాశ్రద్ధగా 'జేకొట్టే' సర్దుబాటులాగానే
అవసరాల వేడి,
అసహనాన్ని డీ-ఫ్రాస్ట్ చేయడం మొదలౌతుంది.
లాగి బిగించిన ముడేదో సడలి,
ముసి ముసి నవ్వు ముత్యాలై జారుతుంది
ఒత్తిడేదో తగ్గి ఆర్ద్రత పెరిగే సూచనగా
పాదరస మట్టం చప్పుడు కాకుండా
జారుతుంది.
క్రోధారుణ పత్రాన్నెవరో క్లోరినైజేషన్ చేసినట్లు
శ్వేతకపోతం రెక్కలు రెపరెపలాడతాయి.
ఆదర్శ దాంపత్యపు అనివార్యపు థియరీ
అత్యవసరంగా ప్రతిపాదించబడుతుంది.
ఛీ - మొహం చూడనన్నంతటి ద్వేషాన్నీ,
థూ- నువ్వెంత పొమ్మన్నంత రోషాన్నీ
మొదలంటా తవ్విపోసి,
ఎప్పటికప్పుడు కొత్త ప్రమాణాలు అట్టహాసంగా
నాటుకునే
ఈ 'రాజీ'వన మహోత్సవాలు,
మానవోన్నతులమై చేసే మూర్జాల దాంపత్యాలు

— పాటిబండ్ల రజని

---

కొంత కాలానికి బయటకు వొదలినా ఎగురజాలని చిలకలాగా తయారవుతున్నది కమల. అది తనకు తెలుస్తూనే వున్నది. అదేనేమో బహుశా కమలకు అర్థం కానిదేదో.

కమల మళ్ళీ మాటల నిజమైన అర్థంతో (బహుశా కలలకు తిరిగి లేదా రూపంఇచ్చుకునేది కూడా) మాట్లాడేది. ఒక్క కిష్టయ్యతోనే...! కమలకు మొదట తన తల్లి తండ్రి మీద ఆ తరువాత సత్యవతి, వీరనారాయణ మీద గొంత/ వరకు కోపంగా వుండేది. అది వ్యక్తం కాకుండానే గొంతు నలుమబడేది. తనకు తెలియకుండానే కమల లోపల ఆ ఊరి ప్రపంచానికి భిన్నమైపోయింది. భిన్నమైన నేపథ్యంలో కిష్టయ్య, కమల ఇద్దరూ ఒకలాగే ముడుచుకుపోయారు.

బజారులోకి దూసినా తప్పుపట్టే సత్యవతి కిష్టయ్యతో మాట్లాడితే మాత్రం ఏమనదు.

"మొద్దు ముండ! నాగండాన తాకింది" కమల తనలో తాను గొణుక్కొని చేదబావి దగ్గర కట్టెల పొయ్యి అంటేసి 'కొప్పెర' పొయ్యిమీద వేసింది.

కమలకు భర్తమీద, అత్తమీద చెప్పరానంత కోపం. కాని ఆ ఇంటి గోడలు ఆమెను భయపెడుతున్నాయి. ఆ ఇల్లు ఒక పద్మవ్యూహంలా తనందులో చిక్కుబడిపోయినట్లుగా తోచింది.

భర్త లేచాడేమోనని యాదికి వచ్చింది.

చేతులకంటిన నీళ్ల తడిని కొంగులో తుడుచు

